ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి 5 మెదక్
జిల్లాల వార్తలు
శుక్రవారం 17 జనవరి 2025



అక్రమ కేసు పెట్టారంటూ
సెల్ టవర్ ఎక్కిన రైతు 7లో
నవోదయ పరీక్షకు 30 కేంద్రాలు
● ఉమ్మడి జిల్లాలో 6,465 మంది విద్యార్థులు

ఫిర్యాదు వస్తేనే.. తనిఖీలు !

- రెస్టారెంట్లు, హోటళ్లలో అనారోగ్యకరమైన ఆహారం
- కానరాని ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం.. వినియోగదారులకు శాపం


ముత్తంగిలోని ఓ రెస్టారెంట్‌లో నిల్వ ఉంచిన మాంసం

సంగారెడ్డి అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ఫిర్యాదు వస్తేనే తనిఖీలు చేస్తామన్నట్టు వ్యవహరిస్తున్న సంగారెడ్డి జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోజువారీ తనిఖీలు చేసిన దాఖలాలు జిల్లాలో కనిపించడం లేదు. దీంతో, బయట ఏం తినాలన్నా.. తాగాలన్నా భయపడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. అడ్డగోలుగా ఆహార కల్తీ.. అపరిశుభ్రంగా కిచెన్‌లు.. కుళ్లిన కూరగాయలు, నిల్వ ఉంచిన మాంసంతో వంటలు.. కాలం చెల్లిన సరుకులతో తిన్నోళ్లకు తిన్నంత అనారోగ్యం అన్నట్టు ఉంది పరిస్థితి. ఇటీవల జిల్లాలోని పలు చోట్ల ఫుడ్ సేఫ్టీ అధికారులు చేసిన తనిఖీల్లో విస్మయం చెందే విషయాలు వెలుగుచూశాయి. పది రోజుల కిందట కందిలోని ఓ దాబా, ముత్తంగిలోని ఓ రెస్టారెంట్, హోటల్‌లో తనిఖీలు చేయగా రిఫ్రిజరేటర్‌లో నిల్వ ఉంచిన మాసం, వంటకాలు, సింథటిక్ కలర్స్ ఉపయోగిస్తున్నట్టు గుర్తించి నోటీసులు జారీ చేశారు. నోటీసులు ఇచ్చి ఆహారన నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు. కానీ, ఆ తరువాత ఏం చర్యలు తీసుకున్నారనే విషయంపై స్పష్టత లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ఆరోగ్య శాఖ మంత్రి ఇలాకాలో తనిఖీలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపులో జగ్గారెడ్డి

- సదాశివపేట అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ఉత్సవాలు
- స్వాములతో కలిసి పేటైతుల్లి నృత్యాలు చేసిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్



అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఆభరణాల ఊరేగింపులో పాల్గొన్న జగ్గారెడ్డి

సదాశివపేట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు ఉత్సవాలను అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. శబరిమల క్షేత్రంలో నిర్వహించే అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు ఉత్సవాల తరహాలో ప్రతీ ఏడాది మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇక్కడ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ. పట్టణంలోని సంగమేశ్వర మందిరం నుంచి ప్రారంభమైన అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు పురవీధుల గుండా నేత్రపర్వంగా సాగింది. అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహం రథంతో పాటు అయ్యప్ప స్వామి స్వర్ణ, వజ్రాభరణాల పెట్టెలను 108 రోజులు దీక్షలు చేసిన అయ్యప్ప స్వాములు నెత్తిన పెట్టుకుని పేటైతుల్లి, కోలాటం ఆటలతో.. భజన సంకీర్తనలతో ఊరేగించారు. ఉత్సవాల్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములతో కలిసి జగ్గారెడ్డి పేటైతుల్లి నృత్యాలు చేశారు. జగ్గారెడ్డితో కరచలనం చేసేందుకు భక్తులు పోటీపడ్డారు. జగ్గారెడ్డి వారికి అభివాదం చేస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాలను తిలకించేందుకు పరిసర గ్రామాలతో పాటు సంగారెడ్డి, జహీరాబాద్, రంగారెడ్డి జిల్లా నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు.

వడపోత వడివడిగా..



రైతు భరోసా.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కోసం వడపోత ముమ్మరంగా జరుగుతున్నది. నాలుగు పథకాలు ఈ నెల 26 నుంచే అమల్లోకి తెస్తున్న నేపథ్యంలో తుది జాబితాపై తర్జనభర్జన పడుతున్నారు. అధికార యంత్రాంగమంతా క్షేత్రస్థాయిలో నిమగ్నమయ్యారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రారంభమైన సర్వే ఈ నెల 20 వరకు కొనసాగనున్నది. 21వ తేదీ నుంచి నిర్వహించే గ్రామసభల్లో అర్హుల పేర్లను ప్రకటించనున్నారు. ఈక్రమంలోనే సాగుకు యోగ్యంకాని భూములపై ప్రత్యేక దృష్టిసారించారు. రేషన్‌కార్డుల కొత్త జాబితాపైనా విచారణ జరుపుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా పథకాలకూ పోటీ తీవ్రంగా ఉండడంతో ఈ దిశగానూ పరిశీలిస్తున్నారు.

- సాగుకు యోగ్యం కాని భూములపై విచారణ
- గందరగోళంగా రేషన్‌కార్డుల జాబితా
- వ్యవసాయ కూలీల సంఖ్యపైనా తర్జనభర్జన
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులపై దృష్టి
- సంగారెడ్డిలో 138, మెదక్‌లో 76 బృందాలతో సర్వే
- గ్రామసభల్లోనే తేలనున్న అర్హుల లెక్క

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, జనవరి 16: ఒక్క సర్వేతో నాలుగు పథకాలకు అర్హులను ఎంపికచేసే పనిలో సంగారెడ్డి, మెదక్ జిల్లాల అధికారులు నిమగ్నమయ్యారు. మూడు రోజుల పండుగ సెలవుల అనంతరం అధికారులంతా క్షేత్రస్థాయిలోని భూములు, ఇళ్ల బాటపట్టారు. అన్ని శాఖల అధికారులు బృందాలుగా ఏర్పాటయ్యారు. సంగారెడ్డి జిల్లాలో 138, మెదక్ జిల్లాలో 76 బృందాల ద్వారా సర్వే ప్రారంభించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి గడువులోగా సర్వేను పూర్తిచేయించేలా చర్యలు చేపట్టారు.

గుట్టలు, వెంచర్లపై విచారణ

రైతుభరోసా పథకం ద్వారా పెట్టుబడి సహాయం అందించే విధంగా ప్రభుత్వం యోచిస్తున్నది. గత ప్రభుత్వంలో అన్నిరకాల భూములకు పెట్టుబడి పేరిట రైతు బంధు డబ్బులు ఇచ్చారు. అయితే సాగుకు యోగ్యమయ్యే భూములకు మాత్రమే రైతుభరోసా అందిస్తామని ప్రకటించి ఆ దిశగా అడుగులు వేస్తోంది. అధికారుల ద్వారా సాగుకు యోగ్యం కాని భూముల లెక్క తేలుస్తున్నారు. గుట్టలు, రాళ్ల రప్పల భూముల వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. రియల్‌ఎస్టేట్ వెంచర్లలో నమోదైన భూములను వ్యవసాయ భూముల జాబితా నుంచి తొలగిస్తున్నారు. కాలువలు, రిజర్వాయర్లలో మునిగిన భూములను గుర్తిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 8.18 లక్షల ఎకరాల్లో భూమి ఉండగా దాదాపు 6 లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేస్తున్నారు. మెదక్ జిల్లాలో 6.82 లక్షల ఎకరాల భూములు విస్తరించగా 3.96 లక్షల ఎకరాల్లోనే సాగు చేస్తున్నారు. ఈ లెక్కన రెండు జిల్లాల్లో దాదాపు 5 లక్షల ఎకరాల భూమిని రైతు బంధు జాబితా నుంచి తొలగించాల్సి ఉంది.

గ్రామసభల్లోనే అర్హులు ఫైనల్

ఈ నెల 21 నుంచి నిర్వహించే గ్రామసభల్లోనే తుది జాబితాలను ప్రకటించనున్నారు. రైతులకు అందించే రైతు భరోసా సహాయంపై ప్రస్తుత సర్వే ద్వారా ఒక అంచనాకు రానున్నారు. కొత్త రేషన్‌కార్డులపైనా తుది విచారణ పూర్తి కాబోతున్నది. ఏటా రూ.12 వేలు అందించడానికి వ్యవసాయ కూలీల జాబితాపైనా కసరత్తు జరుగుతోంది. ఉపాధిహామీ కార్డుల ద్వారా ఈ జాబితాను సిద్ధం చేయనున్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్లకూ తీవ్రమైన పోటీ నెలకొంది. దీంతో ఇళ్లు ఎవరెవరికి ఉన్నాయో.. ఎవరెవరికి లేవు అన్న విషయాలపైనా క్షేత్రస్థాయి సర్వే చేస్తున్నారు. ఈ విషయాలపై మరింత స్పష్టత రావాలంటే గ్రామసభల ద్వారానే సాధ్యమవుతుందని ప్రభుత్వం భావించింది. గ్రామసభల్లో అధికారులు, స్థానికుల సమక్షంలోనే అర్హులను ఎంపిక చేసేలా చర్యలు చేపట్టారు.

రేషన్‌కార్డుల జాబితాపై గందరగోళం

సంగారెడ్డి జిల్లాలో 3.78 లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. తాజాగా 28,576 కొత్త కార్డుల కోసం దరఖాస్తులు రాగా మెదక్ జిల్లాలో 11,515 దరఖాస్తులు వచ్చాయి. ప్రజాపాలన దరఖాస్తులతోపాటు సమగ్ర సర్వే ప్రకారం గుర్తించిన వివరాల ఆధారంగా ఈ కొత్త రేషన్‌కార్డుల జాబితాను విడుదల చేసినట్లు చెబుతున్నారు. దీని ప్రకారమే అధికారులు సర్వే చేస్తున్నారు. అయితే చాలా మంది పేర్లు జాబితాలో కానరావడం లేదు. తాము ప్రజాపాలన దరఖాస్తుల సమయంలోనూ, మీసేవలోనూ, సమగ్ర సర్వేలోనూ రేషన్‌కార్డు కోసం అడిగామంటూ ప్రశ్నిస్తున్నారు. అధికారుల చేతుల్లో ఉన్న జాబితాలో పేర్లు లేకపోవడంపై ఆగ్రహిస్తున్నారు. అయితే కొత్తగా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పుడు దరఖాస్తు చేస్తే కొత్తకార్డులు ఇంకెప్పుడు వస్తాయోనని మండిపడుతున్నారు.

జూనియర్ అసిస్టెంటే

అక్కడ సబ్ రిజిస్ట్రార్

- ఆదాయమున్నా తాత్కాలిక అధికారులతోనే నెట్టుకొస్తున్న వైనం
- ఇక్కడి అధికారి డిప్యూటేషన్‌పై మరోచోట విధుల నిర్వహణ
- మూడేళ్లుగా రెగ్యులర్ అధికారి లేక ఇబ్బందులు



తూప్రాన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోనే అధిక ఆదాయం ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఒకటైన తూప్రాన్ కార్యాలయంలో ఏళ్లుగా ఇన్‌చార్జి అధికారితోనే నెట్టుకొస్తున్నారు. మూడేళ్లుగా సబ్ రిజిస్ట్రార్ లేకుండానే కాలం వెళ్లదీస్తున్నారు. మొన్నటి వరకు సీనియర్ అసిస్టెంట్ ఇన్‌చార్జిగా వ్యవహరించగా.. ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్‌నే సబ్ రిజిస్ట్రార్‌గా కొనసాగిస్తున్నారు. తూప్రాన్‌లో 2007 అక్టోబర్ 1న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాల పునర్విభజన అనంతరం మనోహరాబాద్, వెల్దుర్తి మండలాలను సైతం తూప్రాన్ సబ్‌రిజిస్ట్రార్ పరిధిలోకి చేర్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో అత్యధిక ఆదాయం వచ్చే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తూప్రాన్‌ది నాలుగో స్థానం.

2022 నుంచి ఇదే తంతు

తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్‌గా 2022 జనవరి 12న రజనీరెడ్డిని నియమించారు. నెల రోజులు కొనసాగిన అనంతరం పని ఒత్తిడి కారణంగా ఫిబ్రవరి 11 నుంచి ఆమె సెలవు పెట్టారు. దీంతో, సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రమణకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. సెలవులో ఉన్న రజనీరెడ్డిని 2023 జనవరిలో డిప్యూటేషన్‌పై మరోచోటికి బదిలీ చేశారు. ఇప్పటికీ రికార్డుల్లో ఆమెనే సబ్ రిజిస్ట్రార్‌గా చూపిస్తున్నారు. ఓ డాక్యుమెంట్ విషయంలో నమోదైన కేసు విషయంలో 2024 మేలో ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ రమణను అరెస్టు చేశారు. దీంతో, మరో సీనియర్ అసిస్టెంట్ దివ్యకు బాధ్యతలు అప్పగించగా ఆమె జూలై 22 వరకు కొనసాగారు. 2024 జూలై 23 నుంచి జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌ను ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా కొనసాగిస్తున్నారు.

ఆదాయానికి గండి

తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా కొనసాగుతుండటంతో కార్యాలయాల స్థాయి పెరుగుతుంది. కానీ తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్నతాధికారి లేకపోవడంతో జూనియర్ అసిస్టెంట్‌ను సబ్‌రిజిస్ట్రార్‌గా నియమించారు. దీంతో సర్కారుకు వచ్చే ఆదాయానికి గండి పడుతున్నది.

సబ్ రిజిస్ట్రార్‌ను నియమించాలి

తూప్రాన్‌లో రెగ్యులర్‌గా సబ్ రిజిస్ట్రార్ లేకపోవడంతో ఇబ్బందులు కలుగుతున్నాయి. జూనియర్ అసిస్టెంట్‌ను ఇన్‌చార్జిగా నియమించడంతో పనులు జరగడంలేదు. కొన్ని డాక్యుమెంట్లు పెండింగ్ పెడుతుండటంతో ఇబ్బందులు కలుగుతున్నాయి. తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్‌ను నియమించాలి.

\- ముజీబ్, తూప్రాన్

నిరుపేదలకు సంక్షేమ పథకాలు

- ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేకాధికారి హరిచందన
- చిమ్నాపూర్‌లో రైతు భరోసా సర్వే పరిశీలన

7


మట్టి.. ఇసుక.. దేన్నీ వదలరు..

- జోరుగా అక్రమ రవాణా.. మట్టి దందాకు సిండికేట్
- పట్టించుకోని అధికారులు
- రెచ్చిపోతున్న అక్రమార్కులు

7

రాయితీ.. రాదేమీ..!

- 2019 నుంచి నిలిచిన టీ-ప్రైడ్ నిధులు
- మెదక్ జిల్లాలో రూ. 56.86 కోట్ల బకాయిలు
- సర్కార్ నుంచి కొరవడిన స్పష్టత
- లబ్ధిదారులకు తప్పని నిరీక్షణ



మెదక్ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్లుగా ప్రభుత్వం నుంచి సబ్సిడీ నిధులు రాకపోవడంతో టీ-ప్రైడ్ పథకం లబ్ధిదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. రాయితీ బకాయిల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేకుండాపోయింది. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం తెలంగాణ స్టేట్‌ప్రోగ్రాం ఫర్ ర్యాపిడ్ ఇన్‌క్యూబేషన్ ఆఫ్ దళిత్ ఎంటర్‌ప్రెన్యూర్ (టీ-ప్రైడ్) పథకాన్ని ప్రవేశపెట్టింది. కార్లు, ట్రాక్టర్లు, మ్యాక్స్ పికప్ వాహనాలు, జేసీబీలు, లారీలు, బస్సులు, డీసీఎంలు, బోర్‌మిషన్లు, హార్వెస్టర్లు వంటి వాహనాలను ఈ పథకం కింద కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించింది. బ్యాంకు రుణాల ద్వారా కొనుగోలు చేసిన ఔత్సాహికులకు పరిశ్రమలశాఖ ద్వారా 35 శాతం సబ్సిడీని అందించేది.

నిధులు విడుదలైతే అందజేస్తాం

టీ-ప్రైడ్ పథకం కింద వాహనాలు కొనుగోలు చేసిన వారికి సబ్సిడీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటాం.

\-హరనాథ్, పరిశ్రమలశాఖ ఇన్‌చార్జి జీఎం

జిల్లాలో ఇది పరిస్థితి

జిల్లాస్థాయి పరిధిలో రూ.10 లక్షల లోపు వాహనాలను మంజూరు చేస్తారు. వాటికి సంబంధించి 237 మంది ఎస్సీలకు రూ.6,89,48,424 సబ్సిడీ రావాల్సి ఉంది. అలాగే 665 మంది ఎస్టీలకు రాయితీ కింద వాహనాలను పొందారు. వీరికి రూ.19,56,99,953 సబ్సిడి పెండింగ్‌లో ఉంది. ఇక దివ్యాంగుల కేటగిరీలో ముగ్గురు వాహనాలు తీసుకోగా రూ.7,69,980 సబ్సిడీ ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సి ఉంది.

రూ.10 లక్షల నుంచి రూ.కోటి వరకు..

రూ.10 లక్షల నుంచి రూ. కోటి వరకు విలువ చేసే జేసీబీలు, బస్సులు, లారీల వంటి వాటిని ఈ పథకం కింద మంజూరు చేశారు. వీటికి సంబంధించి జిల్లావ్యాప్తంగా 346 మంది లబ్ధిదారులకు రూ.30,29,60,761 సబ్సిడీ విడుదల కావాల్సి ఉంది. ఇందులో 57 మంది

మిగతా 8వ పేజీలో

జిల్లాలో టీ-ప్రైడ్ పథకం సబ్సిడీ వివరాలు

కేటగిరి	లబ్ధిదారులు	రావాల్సిన సబ్సిడీ
ఎస్సీ	294	రూ.12,02,64,838
ఎస్టీ	949	రూ.44,09,45,786
దివ్యాంగులు	08	రూ.74,68,494

వారవారమూ... మల్లన్నా


ఒగ్గుల పూజలు జగ్గుల మోతలు

మార్మోగనున్న కొమురెల్లి మల్లన్న క్షేత్రం

బొట్టు, బోనం, సిగం, పట్నం వంటి ఎన్నో విశిష్టతల ఆలవాలం.. భక్తుల కొంగు బంగారం.. తెలంగాణ జానపద సాంస్కృతిక చిహ్నం.. కొండ సొరికెలలో వెలసిన కోర మీసాల కొమురెల్లి మల్లన్న ఆలయం. బండారి దేవుడి క్షేత్రంలో మూడు నెలల మహాజాతరకు అంతా సిద్ధమైంది. సత్తేటి వారాల పూజలకు ఈ ఆదివారం అంకురార్పణ జరగనున్నది. ఒగ్గుల పూజలు.. జగ్గుల మోతలు.. డప్పుచప్పుళ్ల దరువులు.. శివసత్తుల పూనకాలు.. పోతరాజుల విన్యాసాలతో మల్లన్న ఆలయం సిగాలూగనున్నది.

- సత్తేటి వారాల మహా జాతరకు వేళాయె
- మూడు నెలల పాటు సిగమూగనున్న కొమురెల్లి
- ఈనెల 19 నుంచి ప్రారంభం
- మార్చి 23న అగ్నిగుండాలతో సమాప్తం


గతేడాది పట్నవారం సందర్భంగా రాజగోపుర ఆవరణలో హైదరాబాద్ భక్తుల రద్దీ


గర్భాలయంలోని మల్లన్నస్వామి

చేర్యాల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ఏ ఆలయంలోనైనా బ్రహ్మోత్సవాలు మూడు, ఐదు, వారం లేదా తొమ్మిది రోజులపాటు జరుగుతాయి. కానీ కొమురవెల్లి మల్లన్న ఆలయంలో మాత్రం మార్గశిర మాసం చివరి ఆదివారం ప్రారంభమై పాల్గుణమాసం చివరి ఆదివారం వరకు మూడు నెలలపాటు సాగుతాయి. ఇటీవలే మల్లన్న కల్యాణం జరగగా.. ఈనెల 19వ తేదీ నుంచి ప్రతీ ఆదివారమూ జాతర కొనసాగనున్నది. సంక్రాంతి తరువాత వచ్చే మొదటి ఆదివారం రోజున పట్నం భక్తులు భారీగా తరలివచ్చి పట్నాలు వేసి బోనాలు నివేదించి పండుగ జరుపుతారు. దీన్ని పట్నంవారంగా పిలుస్తారు. రెండో వారం సికింద్రాబాద్ భక్తులు రావడంతో లష్కర్‌వారంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. గతంలో కేవలం

బ్రహ్మోత్సవ పూజలు

ఫిబ్రవరి 26న మహాశివరాత్రి.. లింగోద్భవ సమయంలో ఏకాదశ రుద్రాభిషేకం, స్వామివారి సేవ, ఊరేగింపు, పెద్దపట్నం నిర్వహించనున్నారు. 27న ఏకాదశ రుద్రాభిషేకం, అన్నపూజ, మార్చి 12న కామదహనం, 14న వసంతోత్సవం (హోళీ వేడుకలు), 23న వీరభద్ర ప్రస్తాయం, భద్రకాళి పూజ, అగ్నిగుండ ప్రజ్వలన, తెల్లవారుజామున గురుపూజ, బలిహరణ, అగ్నిగుండ ప్రవేశం, విజయోత్సవం, మహదాశీర్వచనం.

మహాజాతర వారాలు(సత్తేటి వారాలు)

జనవరి 19 మొదటి వారం (పట్నంవారం), జనవరి 26 రెండోవారం (లష్కర్‌వారం), ఫిబ్రవరి 2 మూడోవారం, ఫిబ్రవరి 9 నాలుగోవారం, ఫిబ్రవరి 16 ఐదోవారం, ఫిబ్రవరి 23 ఆరోవారం, మార్చి 2 ఏడోవారం, మార్చి 9 ఎనిమిదో వారం, మార్చి 16 తొమ్మిదో వారం, మార్చి 23 పదో వారం (అగ్నిగుండాలతో సమాప్తం)

మూడునెలల కాలంలో ఏడు ఆదివారాల పాటు జాతర కొనసాగడంతో సత్తేటి వారాల జాతరగా పేరొందింది. కానీ తిథుల ఆధారంగా ఒక్కోసారి 9-14 వారాల వరకు

మిగతా 7వ పేజీలో

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - బాలానగర్
మీరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - బాలానగర్
మీరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

దుర్గమ్మ సేవలో అదనపు ఎస్పీ

పాపన్నపేట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవానీ మాతను జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన వనదుర్గ భవానీ మాతను దర్శించుకొని ప్రత్యేక అర్చన పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది ప్రతాప్‌రెడ్డి శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.



దుర్గమ్మను దర్శించుకుంటున్న అదనపు ఎస్పీ మహేందర్

హైకోర్టు ప్రమేయంతో రైతుల భూముల్లో సర్వే

కొండాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : కొన్నేళ్ల నుంచి వ్యవసాయ సాగు భూముల్లోకి వెళ్లకుండా ఓ ప్రైవేట్ యాజమాన్యం చుట్టూ ఫెన్సింగ్ వేసి, బౌన్సర్లతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని రైతులు హైకోర్టును ఆశ్రయించారు. గతేడాది అక్టోబరు 15, 2023న హైకోర్టు రైతుల సమక్షంలో సర్వేను జరిపించాలని ఆదేశించింది. దీంతో గురువారం ఆర్డీవో పర్యవేక్షణలో సర్వే జరిపించారు. గతంలో జరిపిన సర్వేలను తమకు అనుకూలంగా మలుచుకుని ప్రైవేట్ యాజమాన్యం తమపై అక్రమంగా బైండోవర్ కేసులు పెట్టించిందని రైతులు ఆరోపించారు. ఇతరుల ప్రమేయం లేకుండా హైకోర్టు ఆదేశాల ప్రకారం సర్వేను నిర్వహించి, తమకు న్యాయం చేయాలని రైతులు కోరుకుంటున్నారు.



రైతుల భూముల్లో సర్వే చేస్తున్న భూకొలతల సిబ్బంది

ఘనంగా రామలింగేశ్వరుడి రథోత్సవం

తూప్రాన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ శివారులోని రామప్పగుట్టపై వెలసిన స్వయంభూ శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి జాతర గురువారం రథోత్సవంతో ముగిసింది. ఉదయం భవానీ రామలింగేశ్వరస్వామిని అందంగా అలంకరించిన రథంపైకి చేర్చి ఆలయం చుట్టూ ఊరేగింపు నిర్వహించారు. ఆలయ పూజారి శలాక ఆత్రేయశర్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. రథోత్సవంలో భక్తులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే జైలుకే..

రామచంద్రాపురం టౌన్ జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నామని ట్రాఫిక్ విభాగం రామచంద్రాపురం సీఐ పవన్ హెచ్చరించారు. గురువారం తెల్లాపూర్ శివారులో రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణం చేసే సమయంలో భద్రతాపరమైన చర్యలు తీసుకోకపోతే కుటుంబసభ్యులు అన్యాయానికి గురవుతున్నారని వివరించారు. అందువల్లే ప్రభుత్వం కఠినమైన నిబంధనలు అమలు చేస్తోందని చెప్పారు.



అవగాహన కలిగిస్తున్న సీఐ పవన్

'బహిరంగ సభను విజయవంతం చేయాలి'

కొండాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలో 25న జరిగే సీపీఎం 4వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి రాజయ్య పిలుపునిచ్చారు. గురువారం తేర్పోల్ గ్రామంలో బహిరంగ సభ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. ఈ మహాసభలకు కేంద్ర కమిటీ పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు వెల్లడించారు. రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాబురావు, ప్రశాంత్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్వార్లతో దాడులకు పాల్పడిన ఏడుగురి అరెస్టు

తూప్రాన్, జనవరి (ఆంధ్రజ్యోతి): తూప్రాన్ పట్టణ కేశవనగర్‌లో సంక్రాంతి పండుగ రోజున పతంగుల దుకాణంపై తల్వార్లు, కర్రలతో దాడులు చేసి యజమాని తుమ్మల గణేశ్‌పై దాడికి చేసి, దుకాణాన్ని ధ్వంసం చేసిన ఏడుగురు సిక్కు వర్గీయులను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ శివానందం వివరించారు. తుమ్మల గణేశ్ ఫిర్యాదు మేరకు హత్యాయత్నం, భారతీయ ఆయుధ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు వివరించారు. తల్వార్లు, కర్రలతో దాడులకు పాల్పడిన తూప్రాన్ పట్టణానికి చెందిన జగితీష్‌సింగ్ అలియాస్ జగదీశ్‌సింగ్, అమర్‌జిత్‌సింగ్ అలియాస్ అమర్‌దీప్‌సింగ్, తుఫాన్‌సింగ్, గోవింద్‌సింగ్, బలరాంసింగ్ అలియాస్ రాంసింగ్, బల్‌జిత్‌సింగ్ అలియాస్ రాజిసింగ్‌ను అరెస్టు చేసినట్లు వివరించారు. అరెస్టు చేసిన ఏడుగురిని రిమాండ్‌కు కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్‌ఐ శివానందం వివరించారు.

గంజాయి తాగుతున్న ఐదుగురి అరెస్ట్

రామచంద్రాపురం టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : గంజాయి తాగుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసిన సంఘటన రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ శశికాంత్‌రెడ్డి వివరాల ప్రకారం.. పాత రామచంద్రాపురంలోని జీహెచ్‌ఎంసీ కార్యాలయం సమీపంలో రామచంద్రాపురానికి చెందిన మనోజ్‌కుమార్, కృష్ణ, మహేష్‌కుమార్, సురేష్, హేమంత్ కుమార్ గంజాయి తాగుతున్నారని సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం రాత్రి సమయంలో దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు చెప్పారు.

అక్రమ కేసు పెట్టారంటూ సెల్ టవర్ ఎక్కిన రైతు


నిజాంపేటలో సెల్ టవర్ ఎక్కిన కౌలు రైతు

నిజాంపేట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కౌలు డబ్బులు విషయంలో జరిగిన గొడవలో తనపై అక్రమ కేసు పెట్టారంటూ ఓ రైతు సెల్‌టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చల్మెడ ప్రాంతానికి చెందిన బొమ్మ చిన్న నారాయణ రెండేళ్ల క్రితం నిజాంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస రెడ్డి పొలాన్ని కౌలుకు చేస్తున్నాడు. ధాన్యం పండించిన తర్వాత తూకం వేస్తే నగదు యజమాని ఖాతాలో జమ అయింది. తనకు రావాల్సిన డబ్బుల కోసం యజమానితో గొడవ పడ్డాడు. దీంతో శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు తనపై అక్రమంగా కేసు పెట్టారని... బాధితుడు సెల్ టవర్ ఎక్కాడు. తనకు న్యాయం చేయకపోతే దూకి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. పోలీసులు వచ్చి.. న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో టవర్ దిగి వచ్చాడు.

అప్పుల బాధతో ఆత్మహత్య


కృష్ణ (ఫైల్)

కౌడిపల్లి, జనవరి (ఆంధ్రజ్యోతి) 16: చెల్లి పెళ్లి కోసం చేసిన అప్పులు తీరే మార్గం కనిపించక ఓ యువకుడు ఉరి వేసుకున్నాడు. ఈ ఘటన కౌడిపల్లిలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పల్లె కృష్ణ తండ్రి భిక్షపతి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో కుటుంబ బాధ్యతలు తీసుకున్న కృష్ణ చెల్లెలి వివాహం కోసం గ్రామంలో గతేడాది రూ. 3లక్షల వరకు అప్పు చేశాడు. తనకున్న మూడు ఎకరాల్లో వ్యవసాయం చేసేందుకు బోరు వేసినా నీరు రాలేదు. అప్పులు తీర్చే మార్గం కనిపించక.. బోరు ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురయ్యాడు. గురువారం ఉదయం పొలానికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేసినా.. లిఫ్ట్ చేయకపోవడంతో పొలానికి వెళ్లి చూడగా, అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకుని కనిపించాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కౌడిపల్లి ఎస్ఐ రంజిత్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి..


వేణు(ఫైల్)

గజ్వేల్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం గజ్వేల్ పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన గౌరిశెట్టి వేణు(46)కు భార్య అలేఖ్య, ఇద్దరు పిల్లలున్నారు. వేణు పట్టణంలో షాపింగ్‌మాల్‌ను నిర్వహిస్తున్నాడు. సంక్రాంతి పండుగకు ముందే అలేఖ్య పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లింది. గత కొంతకాలంగా కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్తాపానికి గురైన వేణు గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు కాలువలో పడి రైతు మృతి


కిష్టారెడ్డి(ఫైల్)

గజ్వేల్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కాలువలో పడి రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అహ్మదీపూర్‌లో గురువారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చాడ కిష్టారెడ్డి తమకున్న వ్యవసాయ పొలంలో వివిధ పంటలు సాగుచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పొలం సమీపంలోని కూడవెళ్లి వాగులో కలిసే పిల్ల వాగులో వ్యవసాయ మోటారు పనిచేయకపోవడంతో బుధవారం మధ్యాహ్నం దానిని సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు వాగులో పడిపోయాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అక్కడికి చేరుకొని వాగులో గాలింపు చేపట్టినప్పటికీ ఆచూకీ లభించలేదు. తిరిగి గురువారం మరోసారి వాగులో గాలింపు చేపట్టి కిష్టారెడ్డి మృతదేహాన్ని బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు..


నాగరాజు (ఫైల్)

హత్నూర, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన హత్నూర మండలం మాధురలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన నింగన్నగారి నాగరాజు (38) బుధవారం రాత్రి గ్రామ శివారులోని దామర చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి, వల వేసి వచ్చాడు. గురువారం తెల్లవారుజామున చెరువు వద్దకు వెళ్లి వలలో చేపలు తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు వల కాళ్లకు చుట్టుకొని నీట మునిగి మృతి చెందాడు. స్థానికులు చూసి కుటుంబీకులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు వెళ్లి పరిశీలించగా.. అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య నర్సమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

అదృశ్యమై.. బావిలో శవంగా..


వైష్ణవి(ఫైల్)

రాయికోడ్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): రాయికోడ్ మండల పరిధిలోని సంగాపూర్ గ్రామానికి చెందిన ఎం.సతీష్ కూతురు వైష్ణవి(11) ఈనెల 9న ఇంట్లో నుంచి వెళ్లి గురువారం గ్రామ శివారు బావిలో శవమై తేలింది. వైష్ణవి తల్లిదండ్రులు రెండు నెలల క్రితం గొడవ పడి విడిపోయారు. ఈ నెల 9న బాలిక కనిపించకుండా పోయింది. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా కనిపించ లేదు. గురువారం గ్రామ శివారులోని పాడుబడిన బావి వద్ద బాలిక దుస్తులు, చెప్పులు కనిపించడంతో అనుమానం వచ్చి చూడగా, బాలిక మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. దీంతో గ్రామస్థులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు పోలీసులకు సమాచారం అందించారు. వైష్ణవి మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు.

బీదర్ దొంగల కోసం చెక్‌పోస్టుల్లో నిఘా


జహీరాబాద్ బీదర్ చౌరస్తా వద్ద తనిఖీలు చేపడుతున్న పోలీసులు

జహీరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకలోని బీదర్‌లో దోపిడీ దొంగలు గురువారం ఏటీఎంలో డబ్బులు పెట్టేందుకు వచ్చిన బ్యాంకు సిబ్బందిపై తుపాకులతో కాల్పులు జరిపి, ఒకరిని చంపేసిన పారిపోయిన ఘటనతో సరిహద్దు పోలీసులు అప్రమత్తం అయ్యాయరు. నిందితులు రాష్ట్రంలోకి వచ్చే అవకాశం ఉందని భావించిన జహీరాబాద్, హద్నూర్ పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జహీరాబాద్‌లోని బీదర్ చౌరస్తా, అల్లనా చౌరస్తాల్లో పట్టణ ఎస్ఐ కాశీనాథ్ వాహన తనిఖీలు చేపట్టారు. న్యాల్‌కల్ మండలం హుసెల్లీ సరిహద్దు చెక్‌పోస్టు వద్ద హద్నూర్ ఎస్ఐ రాజశేఖర్ వాహన తనిఖీలు చేపట్టారు.

మట్టి.. ఇసుక.. దేన్నీ వదలరు..

- జోరుగా అక్రమ రవాణా
- పట్టించుకోని అధికారులు
- రెచ్చిపోతున్న అక్రమార్కులు

కొందరు అక్రమార్కులు ప్రకృతి వనరులను దోచుకుంటున్నారు. మట్టి.. ఇసుకను అక్రమంగా రవాణా చేసి రూ. కోట్లు కూడబెడుతున్నారు. చట్టాలను అపహాస్యం చేస్తూ.. అధికారుల కళ్లు కప్పి.. కొన్ని చోట్ల వారితో కుమ్మక్కై యథేచ్ఛగా తరలిస్తున్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో రాత్రి అయితే చాలు టిప్పర్ల కొద్ది మట్టి తరలిపోతోంది. ఓ నాయకుడి ఆధ్వర్యంలో అక్రమ రవాణా జరుగుతోంది. సిద్దిపేట జిల్లా కుక్కునూరుపల్లిలోనూ మట్టి దందా జోరుగా సాగుతోంది. ధూళిమిట్ట మండలంలో కొందరు ఇసుకాసురులుగా మారారు. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ వీరు దందా సాగిస్తున్నా.. అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేస్తూ.. ముడుపులు తీసుకుని చూసీచూడనట్లు వదిలేస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.


ప్రభుత్వ భూమి నుంచి తరలించిన మట్టి

తోడేస్తున్నారు..


బైరాన్‌పల్లి వాగులో ఏర్పడ్డ గుంతలు

ధూళిమిట్ట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బైరాన్‌పల్లి, జాలపల్లి గ్రామాల్లో కొందరు వాగుల నుంచి ఇసుకను తోడేస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు అంతంత మాత్రమే కురవడంతో వాగుల్లో నీరు తక్కువగా ఉంది. దీనిని అదనుగా తీసుకుని రాత్రి వేళ వాహనాల్లో ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు రాత్రి వేళ ఇసుకను తరలించి ఓ చోట డంప్ చేసి.. అవసరం అయిన వారికి విక్రయిస్తున్నారు. అప్పుడప్పుడు పోలీసులు, రెవెన్యూ అధికారులు పట్టుకుని ఇసుకను సీజ్ చేస్తున్నారు. అయితే, అలా సీజ్ చేసిన ఇసుకను బహిరంగ వేలంలో మళ్లీ దక్కించుకుంటున్న ఘటనలూ చోటు చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని తహసీల్దార్ మధుసూదన్ దృష్టికి తీసుకెళ్లగా.. గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులు లేకపోవడం వల్ల ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచలేకపోతున్నామన్నారు. గ్రామస్థులు సమాచారం అందిస్తే ఇసుక రవాణాపై చర్యలు తీసుకుంటామన్నారు.

కాసులు కురిపిస్తున్న మట్టి



కుకునూరుపల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కొండపోచమ్మ సాగర్ నుంచి నీటిని తరలించేందుకు తవ్విన కాలువలు కొందరు అక్రమార్కులకు కాసులు కురిపిస్తుయి. కాలువలు తవ్వే సమయంలో తీసిన మట్టిని నాడు ఇరువైపులా పోయగా, వాటిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా ముద్దాపూర్, తిప్పారం, మంగోల్ శివార్ల నుంచి రాత్రి వేళ భారీ వాహనాల్లో తరలిస్తూ మండలంతో పాటు ప్రజ్ఞాపూర్, గజ్వేల్, మండలాల్లో వెలుస్తున్న వెంచర్లకు సరఫరా చేస్తున్నారు. ఒక్కో టిప్పర్‌కి రూ. 5వేల నుండి 6వేల వరకు వసూలు చేస్తున్నారు. పలు వాహనాలకు నెంబర్ ప్లేట్లు కూడా లేకపోవడం గమనార్హం. రెవెన్యూ పోలీసు, టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని జరిమానా విధించినప్పటికీ వారిలో ఎటువంటి భయం లేదు. అయితే, ఈ మట్టి మాఫియా వెనుక అధికార పార్టీకి చెందిన ఓ మండల స్థాయి నాయకుడు ఉన్నాడని, గతంలో అధికారులు మట్టి తరలిస్తున్న వాహనాలను పట్టుకోగా.. ఆయనే మధ్యవర్తిత్వం నెరపి జరిమానాలు లేకుండా చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

మట్టి దందాకు సిండికేట్

మనోహరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో రాత్రి అయిందంటే చాలు కొందరు మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇందుకోసం ఓ నాయకుడు సిండికేట్‌ను సైతం ఏర్పాటు చేశాడు. అతని కనుసన్నల్లోనూ యథేశ్చగా మట్టి రవాణా జరుగుతోంది. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. ఇది తమ పరిధి కాదంటూ దాటవేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మనోహరాబాద్ మండల కేంద్రంలో సుమారు 200 పైగా చిన్న పెద్ద పరిశ్రమలు ఉండటంతో ఎక్కడ పడితే అక్కడ మట్టి తవ్వి తరలిస్తున్నారు. రాత్రి వేళ గుట్టుగా సాగుతున్న ఈ దందాపై గ్రామస్థులు పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫోన్ చేయగా, వస్తున్నామంటూ తప్పించుకుంటున్నారు. డయల్ 100కు ఫోన్ చేస్తే.. మట్టి తరలింపుతో మాకు సంబంధం లేదని చెబుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఇలా ఎవరికి వారు పట్టించుకోకపోవడంతో మండలంలో జోరుగా మట్టి అక్రమ రవాణా సాగుతోంది.

గతంలో ప్రత్యేక కమిటీ..

మండలంలో మట్టి దందాపై కలెక్టర్ ఆదేశాలతో గతంలో కమిటీ ఏర్పాటు చేశారు. ఇద్దరు ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవోలతో కమిటీని నియమించారు. రాత్రి వేళ మట్టి తరలిపోకుండా సూపర్‌వైజర్‌ను కూడా నియమించారు. అయినా, దందాకు మాత్రం అడ్డుకట్టపడలేదు.

నాయకుల సిండికేట్

మండలంలో అక్రమ మట్టి తరలింపునకు నాయకులు సిండికేట్‌గా మారినట్లు తెలుస్తోంది. గతం అధికారంలో ఉన్న పార్టీ నాయకుడు.. ఇప్పుడు ఈ దందా కోసమే ఇప్పటి అధికార పార్టీలోకి చేరినట్లు చెప్పుకుంటున్నారు. ఆయన ఆధ్వర్యంలో మట్టి రవాణా సిండికేట్ నడుస్తున్నట్లు చెబుతున్నారు. మండలంలో ఎక్కడికి మట్టి తరలించాలన్నా.. ఎంత రేటుకు విక్రయించాలనే విషయాన్ని ఆయనే డిసైడ్ చేస్తున్నట్లు సమాచారం. ఆయన అనుమతి లేకపోతే అధికారులకు ఫోన్లు చేసి మట్టి టిప్పర్లను పట్టిస్తున్నట్లు సమాచారం. మండలంలో 5 గ్రూపులను ఏర్పాటు చేసి.. ఈ దందా నడిపిస్తున్నట్లు సమాచారం.

నిరుపేదలకు సంక్షేమ పథకాలు

- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరిచందన
- రైతు భరోసా సర్వే ప్రక్రియ పరిశీలన


రైతుభరోసా సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి హరిచందన, సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

కంది, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి హరిచందన అన్నారు. కంది మండలంలోని చిమ్నాపూర్ గ్రామంలో ఆమె సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహర భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విచారణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ ఆయా ఇళ్లలోని సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? జీవనం ఎలా సాగిస్తారు పొలం ఎంత ఉన్నది? అందులో సాగులో ఎంత? వంటి వివరాలను పరిశీలించారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి వివరాలు నమోదు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలులో జిల్లా యంత్రాంగం పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. నిజమైన అర్హులకు పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 20లోగా అన్ని గ్రామల్లో సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో రవిందర్ రెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపివో మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశపరీక్షకు 30 కేంద్రాలు

వర్గల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయం 2024-2026 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశానికి గాను రేపు నిర్వహించే ప్రవేశపరీక్షకు ఏర్పాట్లు పూర్తయినట్లు ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ తెలిపారు. విద్యాలయంలో 6వ తరగతి 80 సీట్లకుగాను ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా 6,465 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయనున్నారు. సిద్దిపేట జిల్లా నుంచి 2,250, మెదక్ జిల్లా నుంచి 1,589, సంగారెడ్డి జిల్లా నుంచి 2,626 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 30 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సిద్దిపేట జిల్లాలో 10, మెదక్ జిల్లాలో 8, సంగారెడ్డి జిల్లాలో 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రవేశ పరీక్ష నిర్వహణలో విధులు నిర్వహించే కేంద్రాలలో 30 మంది పరీక్ష కేంద్రాల పర్యవేక్షకులు, 30 మంది కేంద్ర పరిశీలకులు, ఇతర అధికారులను నియమించినట్లు తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతందని, విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు హెల్ప్‌లైన్ నెంబర్ శ్రీనివాస్‌రావు 73823 35164, ఎంజీ సోని 94489 01318, ప్రిన్సిపాల్ రాజేందర్ 99215 55310 సంప్రదించాలని సూచించారు.

రేషన్ కార్డుల లొల్లి....


ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

నంగునూరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కొన్నేళ్లుగా రేషన్‌కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా.. తమ పేర్లు రాకపోవడం ఏమిటని గ్రామస్థులు అధికారులను నిలదీశారు. పలు పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గురువారం మండలంలోని పాలమాకుల, గట్లమల్యాల, సంతోష్‌నగర్, కోనాయిపల్లి గ్రామాలకు అధికారులు వచ్చిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పాలమాకులలో తహసీల్దార్ సరిత అధికారులతో కలిసి సర్వే చేస్తుండగా, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా తమ పేర్లు జాబితాలో ఎందుకు లేవని గ్రామస్థులు ప్రశ్నించారు. ఉన్నతాధికారులు నుంచి వచ్చిన జాబితా ప్రకారం సర్వే చేస్తున్నామని తహసీల్దార్ సమాధానం ఇచ్చారు. గ్రామంలో సుమారుగా తొమ్మిది వందల మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నామని పూర్తి జాబితా వచ్చేంత వరకు సర్వే చేయవద్దని ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చి, వారి సహకారంతో సర్వే చేపట్టారు. గ్రామస్థుల వినతి మేరకు తహసీల్దార్ సరిత కలెక్టర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. వారి సూచన మేరకు గ్రామస్తుల నుంచి స్వీకరించారు. నంగునూరు, కోనాయిపల్లి గ్రామాల్లోనూ తమ పేర్లు లేవని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.

లాభాలకు ఆశపడి.. యాప్‌లో పెట్టుబడి

నిండా మునిగిన జనం



గజ్వేల్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ఎస్ఎస్ఓ యాప్‌లో పెట్టుబడులు పెట్టి దాదాపు వందలాది మంది యువకులు దారుణంగా మోసపోయారు. వివరాల్లోకి వెళితే.. కొడకండ్ల గ్రామానికి చెందిన దాదాపు 70 మంది అధిక వడ్డీలకు ఆశపడి ఒకరి ద్వారా మరొకరు యాప్‌లో రూ. 500నుంచి రూ. లక్ష వరకు పెట్టుబడి పెట్టారు. రూ. 6 వేలు పెట్టుబడి పెడితే రోజుకు రూ. 1,200 జమ చేస్తామని, రూ. 9 వేలు పెట్టుబడి పెడితే, రూ. 1,600 జమచేస్తామని నమ్మించడంతోపాటు కొన్ని రోజుల పాటు ఈ మేరకు జమ చేశారు. తర్వాత డబ్బులు జమ కాకపోవడంతో మోసపోయామని బాధితులు గగ్గోలు పెడుతున్నారు.


భూముల సర్వే నంబర్లు చూస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

పంట సాగు అవుతోందా.. సొంత ఇల్లు ఉందా..

రామయంపేట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మీకు ఇల్లు.. పొలం ఉందా.. ఉంటే ఆ భూమిని సాగు చేస్తున్నారా.. లేక ఊరికే వదిలేశారా.. అంటూ మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ రైతులను అడిగి తెలుసుకున్నారు. గురువారం ఆయన రామాయంపేట మండల పరిధి కాట్రియాల, కోమటిపల్లిలో చేపట్టిన సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సర్వే నెంబర్లలో వ్యవసాయ భూములుగా చూపుతున్నా.. అక్కడ ఇళ్లు.. వెంచర్లు ఉన్నట్లు గుర్తించారు. దీంతో విస్తుపోయిన కలెక్టర్.. దీనిపై సంబంధిత అధికారులను విచారణ ప్రక్రియపై ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని గ్రామాల్లోనూ సర్వే చేపట్టాలన్నారు.

ఒగ్గుల పూజలు.. జగ్గుల మోతలు

5వ పేజీ తరువాయి

జాతర కొనసాగుతూ వస్తుంది. గతంలో కేవలం మూడు నెలలే ఆలయం తెరిచి ఉండగా, మిగతా రోజుల్లో మూసివేసి ఉండేదని పెద్దలు చెబుతుంటారు. కానీ కాలక్రమేణా మరింత ప్రాచుర్యంలోకి వస్తుండంతో సాధారణ రోజులల్లోనూ భక్తులు అధికసంఖ్యలో తరలివస్తున్నారు. ఇలా ప్రతీ ఆదివారమూ జాతర కొనసాగుతున్నందున మల్లన్న భక్తులకు ఆదివారం ప్రత్యేకంగా నిలుస్తోంది.

పుట్టమన్ను విగ్రహం.. శివుడి ప్రతిరూపం

18వ శతాబ్దంలో కొమురవెల్లిలోని విజయాచల గుట్టల్లో ఓ ముని తపస్సు చేయగా, శివలింగం వెలిసింది. ఆ లింగంపై పెరిగిన పుట్టమన్నుతో మూలవిరాట్టును రూపొందించి స్వామి వారి నాభిలో ఆ శివలింగాన్ని ప్రతిష్ఠించారని ప్రచారంలో ఉంది. శివపురాణంలో పరమశివుడు త్రిపురాసురులను సంహరించిన మాదిరిగా మల్లన్న పాదాలకింద ముగ్గురు రాక్షసుల తలలున్నందున స్వామివారిని పరమశివుడుకి ప్రతిరూపంగా కొలుస్తున్నారు. మరో గ్రామీణచరిత్ర ప్రకారం.. గ్రామానికి చెందిన నీలమాంబ, ఆదిరెడ్డి ఆరోసంతానంగా జన్మించిన మల్లికార్జునుడు పరమశివ భక్తుడిగా అనుగ్రహం పొంది దైవంగా వెలుగొందుతున్నాడని ప్రచారంలో ఉంది. కాగా దశాబ్దాల క్రితం లభ్యమైన హర్యామాయిన్ చిక్కాల ఆధారంగా పరమశివుని అంశతో మల్లన్న వెలిశాడని వీరశైవ పెద్దలు చెబుతున్నారు. సాదారణంగా ఆలయాల్లో దేవతామూర్తుల చూపు తూర్పుదిశవైపు ఉంటుంది. కానీ మల్లన్న ఆలయంలో మాత్రం స్వామి వారి మూలవిరాట్టు పడమరవైపు చూస్తారు. దీంతో పడమటి శివాలయంగా పేరొంది ప్రత్యేకతను చాటుకుంటుంది. ఏ ఆలయమైనా ఒకే సంప్రదాయం ప్రకారంగా పూజాధి కార్యక్రమాలు జరుగుతాయి. కానీ కొమురవెల్లి మల్లన్న ఆలయంలో రెండు సంప్రదాయాలు కనిపిస్తాయి. మల్లన్నస్వామి వీరశైవులకు చెందిన మేడలాదేవీని వివాహమాడిన క్రమంలో వీరశైవాగమశాస్త్రం ప్రకారం వీరశైవార్చకులు గర్భాలయంలో వేదమంత్రోచ్చారణలతో ఆర్జిత సేవలు నిర్వహిస్తారు. అలాగే యాదవుల ఆడబిడ్డ అయిన కేతలాదేవీని వివాహమాడినందున యాదవులు పంచరంగులతో పట్నాలు వేసి పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు బోనం నివేదించి, పట్నం వేసి మొక్కులు చెల్లించుకుంటారు. ఆనవాయితీగా విజయాచలగుట్టపై మల్లన్న సహోదరి అయిన ఎల్లమ్మతల్లికి బోనం నివేదించి కల్లును శాకపోసి ఒడిబియ్యాలు సమర్పిస్తారు.


కొమురవెల్లి రాజగోపురం ఎదుట వీరకోలలతో జోగినుల చిందులు(ఫైల్)

మల్లన్న హుండీ లెక్కింపు

33 రోజుల్లో భారీగా ఆదాయం.. ఐదేళ్లుగా ముల్లెకట్టిన వాటిపై అనుమానాలు

చేర్యాల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో గురువారం కానుకలు, ఒడిబియ్యం హుండీ లెక్కింపులు చేపట్టారు. ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో దేవాదాయశాఖ మెదక్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలోఆలయ ముఖమండపంలో శివరామకృష్ణ భజనమండలి సేవాసమితి సభ్యులు లెక్కింపులు జరిపారు. ఈసందర్భంగా రూ.73,14,488 నగదు, 134గ్రాముల మిశ్రమ బంగారం, 9.300కిలోల మిశ్రమ వెండి, 26 విదేశీ కరెన్సీ నోట్లు, 10 క్వింటాళ్ల మిశ్రమ బియ్యం లభ్యమయ్యాయి. గత డిసెంబర్‌లో స్వామి వారి కల్యాణంకు ముందే హుండీ లెక్కింపులు చేపట్టినప్పటికీ 33 రోజులలో ఈ ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరింటెండెంట్‌లు సురేందర్‌రెడ్డి, శ్రీరాములు, ధర్మకర్తలు, అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


ఐదేళ్లుగా హుండీలోనే నిల్వచేసిన బంగారు మొక్కు బడుల సంచి

ఐదేళ్లుగా సంచిలోనే..

మహామండపంలోని ఓ ప్రధాన హుండీలో ఐదేళ్లుగా ఓ సంచిలో దాచిపెట్టిన బంగారం, వెండి గురువారం గుర్తించడం కలకలం రేపింది. 2020లో ఆ సంచిని హుండీలో ఎవరుపెట్టారు. ఎందుకు దాచారన్న విషయంపై అనుమానాలు రేకెత్తాయి. అప్పటినుంచి ఎన్నోసార్లు హుండీ లెక్కింపులు చేపట్టినప్పటికీ సుమారు 5 గ్రాముల మిశ్రమ బంగారం, సుమారు 4.50కిలోల వెండి మొక్కుబడులున్న సంచిని గుర్తించకపోవడంపై సందేహాలు తలెత్తుతున్నాయి. ఈవో రామాంజనేయులును వివరణ కోరగా, ఐదేళ్ల హుండీలెక్కింపుల రికార్డులు పరిశీలించామని, కానీ హుండీలో అంత సొమ్ము ఎందుకు దాచిపెట్టారన్న విషయపై విచారణ చేస్తామన్నారు.

న్యూస్ బాక్స్

ప్రభుత్వ పథకాలపై సమావేశం

పెద్దశంకరంపేట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఫీక్‌ఉన్నిసా మాట్లాడుతూ గ్రామాల్లో ఇందిరమ్మ గృహాల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో విఠల్‌రెడ్డి, ఈజీఎస్‌ఏపీవో నవాజుద్దీన్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

తూప్రాన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తూప్రాన్ (దాతర్‌పల్లి) సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.అనురాధ ఒక ప్రకటన కోరారు. ఫిబ్రవరి ఒకటి వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అలాగే 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీల భర్తీకి సైతం దరఖాస్తులు కోరుతున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల, ఆదాయ ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఫొటోతో దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

బహుమతుల ప్రదానం

కౌడిపల్లి, జనవరి (ఆంధ్రజ్యోతి) 16 : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని బీఆర్ఎస్ మండల నాయకుడు మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మహ్మద్‌నగర్‌లో మూడురోజులుగా మహ్మద్‌నగర్ ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్‌నగర్ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, రవియాదవ్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి : ఎంఐఎం

నారాయణఖేడ్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని ఎంఐఎం ఖేడ్ అధ్యక్షుడు మోయిద్‌పటేల్ కోరారు. గురువారం ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో అసంపూర్తి దశలో నిలిచి పోయిన సీసీరోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులు, తాగునీటి పైప్‌లైన్ల పనులను పూర్తి చేయాలన్నారు. అలాగే వీధిదీపాలను ఏర్పాటు చేయాల వినతిపత్రంలో కోరారు.

క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రశాంత్

రామచంద్రాపురం టౌన్ జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ పటాన్‌చెరు నియోజకవర్గం అధ్యక్షుడిగా ప్రశాంత్‌ను ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రసిడెంట్ శంకర్, ప్రధాన కార్యదర్శిగా జోసఫ్‌లను ఎన్నుకున్నారు. గురువారం బీఆర్ఎస్ నాయకుడు ఆదర్శరెడ్డి వీరిని సత్కరించారు.

నేడు డయల్ యువర్ డీఎం

నారాయణఖేడ్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఖేడ్ ఆర్టీసీ డిపోలో శుక్రవారం మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్టీసీ డీఎం మల్లేశయ్య గురువారం తెలిపారు. మరిన్ని మెరుగైన సేవలను అందించడానికి సూచనలతో పాటు సమస్యలను 9959223170 నెంబరుకు ఫోన్‌చేసి వివరించాలన్నారు.

19న ఉచిత నేత్ర శిబిరం

నారాయణఖేడ్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని విశ్రాంత ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులకు 19న ఉచిత నేత్ర శిబిరాన్ని మ్యాక్స్ విజన్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు నర్సింలు, సయ్యద్ మైనోద్దీన్, టీ.వీరయ్యలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఉదయం 10 నుంచి 3 గంటల వరకు నిర్వహించనున్న శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



కోహీర్‌లో రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుడి వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



మెదక్ పట్టణంలో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి

పారదర్శకంగా సంక్షేమ పథకాల సర్వేలను చేపట్టాలి

- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్
- పలు మండలాల్లో రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల సర్వే

కోహీర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల సర్వేలను చేపట్టాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన కోహీర్‌లో కొనసాగుతున్న రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల సర్వేలను ఆయన పరిశీలించారు. సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్న పలువురి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే వివరాలను తెలుసుకున్నారు. పలువురు లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆర్థిక స్థితిగతులు, నివాస పరిస్థితులను తెలుసుకున్నారు. అలాగే రైతుభరోసా సంక్షేమ పథకం కోసం దరఖాస్తులు చేసుకున్న పలువురు రైతుల పొలాల వద్దకు వెళ్లి పొలాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాలశంకర్, ఎంపీడీవో భారతి, ఏవో నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

●కొండాపూర్: కొండాపూర్ మండల పరిధిలోని అలియాబాద్‌లో జరుగుతున్న రైతుభరోసా సర్వేను ఆర్డీవో రవీందర్‌రెడ్డితో కలిసి ట్రైనీ కలెక్టర్ మనోజ్ పరిశీలించారు. ఈ సర్వేలో సర్వేయర్ సిద్ధులు, రెవెన్యూ, అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

●ఝరాసంగం: ఝరాసంగం మండలంలో కొనసాగుతున్న భూముల సర్వేను ట్రైనీ కలెక్టర్ మనోజ్ పరిశీలించారు. రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సమన్వయంతో సర్వేను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమలరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశం, ఆర్ఐ రామారావు పాల్గొన్నారు.

●కల్హేర్: మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో జరుగుతున్న రైతుభరోసా సర్వేను నారాయణఖేడ్ ఆర్డీవో అశోకచక్రవర్తి, కల్హేర్ మండలం ఖానాపూర్(కె) గ్రామంలో జరుగుతున్న సర్వేను నారాయణఖేడ్ వ్యవసాయ సహాయ సంచాలకులు నూతన్‌కుమార్ గురువారం వేర్వేరుగా పరిశీలించారు. ఈ సర్వేలో సిర్గాపూర్ తహసీల్దార్ ఉమాశంకర్, కల్హేర్, సిర్గాపూర్ ఏవోలు వెంకటేశం, హరిక్రిష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

●నారాయణఖేడ్: నారాయణఖేడ్ మండలంలో తహసీల్దార్ భాస్కర్, వ్యవసాయ శాఖ అధికారి శంకర్ ఆధ్వర్యంలో ఆరు బృందాలుగా ఏర్పడి బాణాపూర్, జగన్నాథ్‌పూర్, పిప్రి, అల్లాపూర్, హంగర్గ.బి, ఖాజీపూర్, సంజీవన్‌రావుపేట తదితర గ్రామాల్లో సర్వే చేశారు. ఈ సర్వేల్లో ఏఈవో సతీష్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

●నాగల్‌గిద్ద: నాగల్‌గిద్ద మండలంలో రైతుభరోసా సర్వేను రెవెన్యూ, వ్యవసాయ అధికారులు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివక్రిష్ణ, ఏవో ప్రవీణ్‌చారి, ఏఈవోలు పాల్గొన్నారు.

●మనూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన రైతుభరోసా సర్వే వివరాలను తహసీల్దార్ వెంకటస్వామి, వ్యవసాయాధికారులు మనూరు మండలంలో గురువారం నమోదు చేశారు.

●వట్‌పల్లి: వట్‌పల్లి మండలం ఖాదిరాబాద్‌లో రైతుభరోసా సర్వేను ఆర్డీవో పాండు గురువారం ప్రారంభించారు. అదేవిధంగా మరవెల్లి, దేవునూర్, ఉసిరికపల్లి గ్రామాల్లో ఏడీఏ సత్యనారాయణ పరిశీలించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ కిశోర్ పాల్గొన్నారు

●జహీరాబాద్: జహీరాబాద్ మండలంలోని హోతి(బి), దిడిగి గ్రామంలో కొనసాగుతున్న సర్వే పనులను వ్యవసాయ శాఖ ఏడీఏ బిక్షపతి గురువారం పరిశీలించారు.

మెదక్ జిల్లాలో

మెదక్ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అధికారులకు సూచించారు. గురువారం పట్టణంలో లబ్ధిదారుల ఎంపిక కోసం జరుగుతున్న సర్వే మండలస్థాయి అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, ఆర్ఐ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

●చిన్నశంకరంపేట: చిన్నశంకరంపేట మండలంలోని తహసీల్దార్ మన్నన్ ఆధ్వర్యంలో పలుశాఖలకు చెందిన అధికారులు ఫీల్డ్ సర్వేను నిర్వహించారు. మెదక్ ఆర్డీవో రమాదేవి ఆకస్మికంగా సందర్శించి సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో లక్ష్మీప్రవీణ్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, సిబ్బంది పాల్గొన్నారు

●తూప్రాన్: తూప్రాన్ మండలంలోని నాగులపల్లి వద్ద హైవే 44 పక్కన మాసాయిపేట స్టేషన్‌లో మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు, సర్వేయర్ బాలకృష్ణ సర్వే చేపట్టగా, జడ్పీ సీఈవో ఎల్లయ్య, ఎంపీడీవో శేషాద్రి పరిశీలించారు. హస్సేన్‌పూర్ శివారులో నిర్వహించిన సర్వేను తహసీల్దార్ విజయలక్ష్మి, ప్రేమ్‌కుమార్ పరిశీలించారు.

●నర్సాపూర్: నర్సాపూర్ మండలంలో ప్రారంభమైన సర్వేను ఆర్డీవో మహిపాల్, తహసీల్దార్ కే.శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సిద్ధిరాంరెడ్డి, సర్వే అధికారులు పాల్గొన్నారు.

●అల్లాదుర్గం: అల్లాదుర్గం మండలంలోని వెంకట్రావుపేట, సీతానగర్, మాందాపూర్, కాయిదంపల్లి తదితర గ్రామాల్లోని వ్యవసాయ భూములను, గృహాలను తహసీల్దార్ మల్లయ్య, వ్యవసాయ శాఖ మండల అధికారి రాజేశ్‌కుమార్ సందర్శించి సర్వే చేపట్టారు.

●చేగుంట: చేగుంట మండలంలోని మక్కరాజిపేట్, చిన్నశివనూర్, చందాయిపేట్, బోనాల, వడియారంలో చేపట్టిన రైతుభరోసా సర్వేను మండల ప్రత్యేకాధికారి హైమావతి, తహసీల్దార్ నారాయణ, వ్యవసాయ అధికారి హరిప్రసాద్ పరిశీలించారు.

●టేక్మాల్: టేక్మాల్ మండల కేంద్రంలోని బొడ్మాట్‌పల్లి, ఎక్లాస్‌పూర్, తంపులూర్, మల్కాపూర్, షాబాద్ గ్రామాల్లో రైతుభరోసా సర్వేను ఏవో రాంప్రసాద్, తహసీల్దార్ తులసీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

●వెల్దుర్తి: వెల్దుర్తి మండలంలో వెల్దుర్తి, పెద్దపూర్ గ్రామాల్లో నిర్వహించిన రైతుభరోసా, రేషన్‌కార్డుల సర్వేను ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీవో విఘ్నేశ్వర్ పరిశీలించారు. అలాగే మండల పరిధిలోని ఉప్పులింగాపూర్, హస్తాల్‌పూర్, బండపోసన్‌పల్లి, ధర్మారం, మంగళపర్తి గ్రామాల్లో రెవెన్యూ , వ్యవసాయ అధికారులు రైతుభరోసా సర్వేను నిర్వహించారు.

కేటీఆర్‌పై కక్షపూరితంగానే కేసులు

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



నర్సాపూర్‌లోని తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు కక్షపూరితంగానే తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్‌లోని తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ ప్రతిష్ఠను ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈకార్ రేస్ పోటీలు ఏర్పాటు చేస్తే.. దానిని తప్పుబడుతూ.. చేయని అవినీతిని అంటగడుతూ కేసుల పేరిట ఈడీ, ఏసీబీ విచారణ అంటూ వేధింపులకు గురిచేయడం దారుణమన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు కూడా కార్ రేసును ఇక్కడికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించినా సఫలం కాలేదని, కానీ కేటీఆర్ ప్రత్యేక కృషి వల్ల ప్రపంచస్థాయి పోటీలు ఇక్కడికి వస్తే దానిపై ఇంత రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉన్నదన్నారు. కారు రేస్ పోటీలకు రూ.55 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారంటున్నా.. అందులో ఎక్కడ అవినీతి జరిగిందో చూపలేకపోతున్నారని అన్నారు. కేవలం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతున్నందున కక్షగట్టి ఈవిధంగా చేస్తున్నాయని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రతిపక్ష పార్టీగా తాము ప్రశ్నిస్తూనే ఉంటామని సునీతారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయిమోద్దీన్, మాజీ జడ్పీటీసీ బబియానాయక్, నాయకులు సంతోష్‌రెడ్డి, సత్యంగౌడ్, జగదీష్, దండుదశరత్, భిక్షపతి, రామచందర్, అంజనేయులుగౌడ్, ఎల్లం, జీవన్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.

గోదానం చేసిన ఎమ్మెల్యే

శివ్వంపేట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే సునీతారెడ్డి స్వగ్రామం మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలోని ఆమె సగృహంలో కుటుంబసభ్యులతో కలిసి గంగిరెద్దుల వారికి ఆవును దానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం: ఎమ్మెల్యే సంజీవరెడ్డి



మనూరులో ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మనూరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన మనూరులో బిరాదర్ దత్తు ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధారెడ్డి, శంకర్ ముదిరాజ్, దిలీప్‌రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

నారాయణఖేడ్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ తహసీల్ మైదానంలో కొన్నిరోజులుగా నిర్వహించిన మోడీ కప్ సీజన్-2 విజేతలకు గురువారం బహుమతుల ప్రదానం నిర్వహించారు. విన్నర్‌గా నిలిచిన వీఎస్‌వీ జట్టుకు రూ.55,555, రన్నర్‌గా నిలిచిన వినయ్ టీంకు రూ.25,555 నగదు బహుమతిని అందజేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్‌షెట్కార్, ఎస్ఐ శ్రీశైలం, బీజేపీ నాయకులు బస్వరాజ్, అరుణ్‌రాజ్, పత్రి రామక్రిష్ణ, మాణిక్, రాజశేఖర్‌గౌడ్, దశరత్, మాజీ ఎంపీటీసీ ముజమ్మిల్, సద్దాం పాల్గొన్నారు.

మొరాయిస్తున్న 108 వాహనాలు

- వైద్యం కోసం వెళ్లడానికి భయపడుతున్న జనాలు



ఖేడ్, మనూరులో కాలం చెల్లిన 108 వాహనాలు

నారాయణఖేడ్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో వైద్యశాలలకు తరలించి సత్వరమే చికిత్సలు చేయించడం కోసం ఏర్పాటు చేసిన 108 వాహనాలు కాలం చెల్లి మొరాయిస్తున్నాయి. ఈ వాహనాల్లో వైద్యం కోసం ప్రయాణం చేయడానికి జనాలు భయపడుతున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతిష్ఠాత్మకంగా 108 వాహనాలను ఏర్పాటు చేశారు. ఎక్కడ ప్రమాదం జరిగినా, ఎక్కడ ప్రసవం కోసం మహిళలు ఇబ్బందులకు గురవుతున్నా 108కు సమాచారం అందించగానే అక్కడికి చేరుకునేది. అప్పట్లో ఏర్పాటు చేసిన నారాయణఖేడ్, మనూరు 108 వాహనాలు దాదాపు 3,60,000 కిలో మీటర్లు తిరగడంతో కాలం చెల్లిపోయాయి. దీంతో వాహనాలు తరచూ రోగులను వైద్యశాలలకు తరలిస్తున్న క్రమంలో, మార్గమధ్యంలోనే చెడిపోయి మొరాయిస్తున్నాయి. దీంతో వైద్యశాలలకు సకాలంలో చేరుకోలేని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో రోగులు ప్రైవేటు అంబులెన్స్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. పక్షంరోజుల్లో మనూరు, నారాయణఖేడ్ వాహనాలు నాలుగైదు చోట్ల మొరాయించాయని బాధితులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నారాయణఖేడ్ ప్రాంతం మారుమూల ప్రాంతంలో ఉన్నందున, ఖేడ్, మనూరులకు నూతన వాహనాలను కేటాయించడమే కాకుండా నాగల్‌గిద్ద మండలానికి కూడా నూతన 108 వాహనాన్ని కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

టాటా ఏస్ వాహనం టైర్లు చోరీ

తూప్రాన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): తూప్రాన్ పట్టణంలో పార్కింగ్ చేసిన వాహనం టైర్లు చోరీకి గురయ్యాయి. మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామానికి చెందిన పిట్టల చెన్నయ్య తూప్రాన్‌లో నివాసముంటున్నాడు. వ్యాపారం చేసేందుకు టాటా ఏస్ వాహనం కొనుగోలు చేశారు. బుధవారం రాత్రి తను నివాసముండే చిల్డ్రన్స్ హైస్కూల్ వద్ద పార్కింగ్ చేశాడు. రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వాహనానికి చెందిన నాలుగు టైర్లుచోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాయితీ.. రాదేమీ..!

5వ పేజీ తరువాయి


ఎస్సీలకు రూ. 5,13,16,414 రావాల్సి ఉండగా.. 284 మంది ఎస్టీలకు రూ.24,52,45,833 విడుదల కావాల్సి ఉంది. అలాగు ఐదుగురు దివ్యాంగులకు సంబంధించి రూ.63,98,514 అందాల్సి ఉంది.

ప్రయోజనం ఇలా..

టీ-ప్రైడ్ పథకం కింద కొనుగోలు చేసే వాహనాలకు జిల్లా, రాష్ట్రస్థాయిలో మంజూరు చేస్తారు. రూ.10 లక్షల లోపు విలువ కలిగిన వాహనాలకు కలెక్టర్ చైర్మన్‌గా జిల్లాస్థాయి కమిటీ మంజూరు చేయగా... రూ.10 లక్షల నుంచి రూ.75 లక్షల వరకు కలిగిన వాహనాలకు పరిశ్రమలశాఖ డైరెక్టర్ చైర్మన్‌గా కలిగిన కమిటీ ఆమోదం తెలుపుతోంది. పురుషులకు 35 శాతం, మహిళలకు 40 శాతం సబ్సిడీని అందజేస్తున్నది. ఈ కేటగిరీలకు సంబంధించి జిల్లాలో మంది లబ్ధిదారులు బ్యాంకు రుణాల ద్వారా వాహనాలను కొనుగోలు చేశారు. వాటికి సంబంధించి రూ.56,86,79,118 సబ్సిడీ నిధులు విడుదల కావాల్సి ఉంది. 2019 ఆగస్టు నుంచి ఈ చెల్లింపులు నిలిచిపోయాయి. ఉన్నతాధికారులతోపాటు పరిశ్రమల శాఖ కార్యాలయం చుట్టూ లబ్ధిదారులు చెప్పులరిగేలా తిరుగుతున్నా సర్కారు నుంచి స్పందన లేకపోవడం గమనార్హం.

విద్యుత్ పనులకు నిధులు మంజూరు చేయాలి

- జీహెచ్‌ఎంసీ జెడ్సీకి కార్పొరేటర్ విజ్ఞప్తి



జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్

పటాన్‌చెరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : పటాన్‌చెరు డివిజన్ పరిధిలో విద్యుత్, మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, ఎస్‌ఈ శంకర్‌నాయక్‌కు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ గురువారం విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో సరైన లైట్లు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఆల్విన్ కాలనీ నుంచి సింఫనీపార్క్ హోమ్స్ వరకు 20 నూతన హైమాస్ట్ లైట్లు అమర్చాలని కోరారు. కార్మికులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు రాత్రి పూట ఇండ్లకు వచ్చే క్రమంలో చీకట్లో ఇబ్బందులు పడుతున్నారన్నారు. జాతీయ రహదారి విస్తరణ నేపథ్యంలో పాత స్తంభాలను తొలగించారని, వాటి స్థానంలో కొత్తవాటిని యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. కార్పొరేటర్ ప్రతిపాదనలకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అంచనాలు రూపొందించి నిధులు విడుదల చేస్తామని హామీఇచ్చారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నారాయణఖేడ్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : తుర్కపల్లి, గంగాపూర్ గ్రామాలకు చెందిన తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 నుంచి 2000 సంవత్సరం వరకు ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గురువారం తుర్కపల్లి పటేల్ చెరువు వద్ద నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు.

కొత్త రేషన్‌కార్డుకు ఇవే అర్హతలు

రామచంద్రాపురం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : కొత్త రేషన్‌కార్డు పొందడానికి ఉండాల్సిన అర్హతలను తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి గురువారం తెలిపారు. తరి 3.50, ఖుష్కీ పొలం 7.5 ఉన్న వారు, పేదలు, అతి పేదలు అర్హులన్నారు. ప్రభుత్వ, పబ్లిక్, ప్రవేటు సెక్టార్ ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ డాక్టర్స్, కాంట్రాక్టులు, స్వయం ఉపాధి పొందుతున్నవారు, కారు ఉన్న వారితో పాటు పెన్షన్‌దారులు, పెద్దపెద్ద వ్యాపారులు అనర్హులని పేర్కొన్నారు. దరఖాస్తుదారుడి స్థితిగతులను పరిశీలించిన విచారణ అధికారికి రేషన్‌కార్డుకు అర్హుడా కాదా అన్న విషయాన్ని నిర్ధారించే అధికారం ఉంటుందన్నారు. ఈ నెల 20వ తేదీవరకు దరఖాస్తు చేసుకున్న వారి వద్దకు అధికారులు వచ్చి విచారణ చేస్తారన్నారు. వార్డు సభల ద్వారా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు.

'ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి'

జగదేవ్‌పూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు, కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. జగదేవ్‌పూర్ మండల కేంద్రానికి చెందిన దోమ పోచయ్య మృతిచెందగా వారి కుటుంబసభ్యులను గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ రాష్ట్ర నాయకులు పెద్ద యాదగిరి, రాజు, పెరిక సునీత పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



ఇబ్రహీంపూర్‌లో నాటుకోళ్ల ఫామ్‌ను పరిశీలిస్తున్న పీడీ శ్రీనివాస్‌రావు

చేగుంట, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబం అన్నివిధాలుగా ముందుకు సాగుతుందని డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్‌రావు అన్నారు. చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్‌లో మహిళా శక్తి ద్వారా రుణం పొందిన లబ్ధిదారుల నాటుకోళ్ల పెంపకం ఫామ్‌ను, వడియారంలో గార్మెంట్ షాపును ఆయన పరిశీలించి మాట్లాడారు. బ్యాంక్ ద్వారా పొందిన రుణాన్ని వృథా చేయకుండా లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మీనర్సమ్మ, సీసీలు రామస్వామి, స్వామి లబ్ధిదారులు పాల్గొన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించం
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్



రంగంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్

కొల్చారం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. గురువారం రంగంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు సబబు కాదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలిపారు. జనవరి 26న మరికొన్ని పథకాలను అమలు చేయడం జరుగుతుందని సూచించారు. పదేళ్లలో రేషన్‌కార్డు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. అధికారం లేకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. వేల కోట్ల రూపాయలు దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనిని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమం కోసం అహర్నిశలుగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మల్లేశం, మాజీ సర్పంచ్ సుజాతారమేష్, రవీందర్‌గౌడ్, దుర్గేష్‌గౌడ్, సాయగౌడ్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రంగంపేట గ్రామంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీల విజేతలకు మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి రూ.30 వేలు క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలన్నారు.